Dear All,

As all of you know, we have developed Nano (no-aggregate) Concrete in 2010 and immediately cast the eastern dome totally with Nano Concrete as demonstration structure.



In our urge to take the product to the field for public awareness, we have evolved a program to execute some number of slabs for schools and temples. Under this program we have executed a slab yesterday to the Mandapam of Sree Uyyala Kameswari Devi in Madhupada Village (near S.Kota). Here is attached the link for on-line press note and also reproduced one version of article below:

ఈనాడు మంగళవారం ఏప్రిల్ 9, 2013

# ఇసుక, పిక్కరాయి లేకుండా శ్లాబ్ నిర్మాణం

**• ఫ్లైయాష్‌తో తొలిసారిగా కట్టడం**

మధుపాడ (గంట్యాడ), న్యూస్‌టుడే: ఇసుక, పిక్కరాయి లేకుండా ఇంటి శ్లాబ్ నిర్మించడం సాధ్యమేనని నిరూపించారు విజయనగరానికి చెందిన పరిశోధకులు ఎన్.కాళిదాసు, ఆయన సతీమణి భానుమతిదాసులు. ఫ్లైయాష్ ఉపయోగించి విజయనగరం జిల్లా గంట్యాడ మండలం మధుపాడలోని ఉయ్యాల కామేశ్వరి ఆలయ పైకప్పును సోమవారం ప్రయోగాత్మకంగా నిర్మించారు. ఫ్లైయాష్ ఉపయోగించి వ్యర్థాలతో ప్రత్యామ్నాయ వనరులు సమకూర్చుకోవాలనే లక్ష్యంతో ఫాల్‌జి ( ఫ్లైయాష్, లైమ్, జిప్సం) ఇటుకలు తయారయ్యాయి. 1990లో దీనిపై విశేష పరిశోధనలు చేసిన దంపతుల తాజా ప్రయత్నమే నానోకాంక్రీట్ శ్లాబ్. భూమి మీద సహజ వనరులను మిగిల్చి, వాతావరణ సమతౌల్యం కాపాడే లక్ష్యంతో ఈ దంపతులు గత రెండు దశాబ్దాలుగా పరిశోధనలు చేస్తున్నారు. రానున్న రోజులలో ఇసుక, రాయి కోసం ఉన్న సహజ వనరులను పూర్తిగా వినియోగిస్తే ఈ వనరులు కనుమరుగైపోతాయని వారు అంటున్నారు. ఇసుక కోసం తమిళనాడు, కేరళ రాష్ట్రాలు వివాదాలు పడుతున్నాయని, రాయి కోసం కొండలు తరిగిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామం వల్ల ప్రకృతి సమతౌల్యం దెబ్బతింటోందని, తద్వారా అనర్థాలు వస్తాయని వారు చెబుతున్నారు. తొలిసారిగా ఇసుక పిక్క వాడకుండా కాంక్రీట్ వేశామని, ఇంటి పైకప్పుపై డూమ్ నిర్మించి పరిశీలించామని వారు చెప్పారు. తరువాత 2004లో నిర్మాణం చేపట్టి ఫలితం పొందామని తెలిపారు. నేలమీద పలకలు నిర్మించి పైకి ఎక్కించకుండా నేరుగా శ్లాబ్ వేయడం ఇదే తొలిసారని వారు తెలిపారు.



**ఇసుక, పిక్క లేకుండా నిర్మించిన శ్లాబ్**
**అంతర్‌చిత్రంలో కాళిదాసు, డాక్టర్ భానుమతి**

సిమెంట్, ఫ్లైయాష్, ఎన్‌హైడ్రడ్, కెమికల్ మిశ్రమంతో నిర్మిస్తున్న ఈ నిర్మాణాలు వెయ్యేళ్ల వరకు ఉంటాయని వారు భరోసా ఇస్తున్నారు. అవసరమనుకుంటే 200 ఏళ్ల తరువాత ఇందులో వాడిన ఇనుమును తిరిగి ఉపయోగించుకోవచ్చని వారు చెబుతున్నారు. ఫ్లైయాష్ పరమాణు రూపంలో ఉండడం వల్ల ఇంత బలం కలిగి ఉంటుందని వారు అంటున్నారు. ప్రస్తుతం విశాఖ శీలానగర్‌లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ సాలిడ్ వేస్ట్ రీసెర్చ్ అండ్ ఎకలాజికల్ బ్యాలన్స్ ద్వారా పరిశోధనలు చేస్తున్న ఈ దంపతులది విజయనగరం. విశాఖ గాయత్రీ ఇంజినీరింగ్ కళాశాలతో సంయుక్తంగా వీరు పరిశోధనలు చేస్తున్నారు. వరల్డ్ బ్యాంకు సహకారంతో ఫాల్‌జి నిర్మాణాలపై విస్తృత పరిశోధనలు చేస్తున్నామని, కెమికల్ ఇంజినీరింగ్‌లో పరిశోధన చేయడం వల్ల ఈ రంగంలో రాణించగలుగుతున్నానని డా.ఎన్.భానుమతి తెలిపారు. ఫాల్‌జి ఇటుకలపై చేసిన పరిశోధనలు మంచి ఫలితాన్ని ఇచ్చాయని ఇన్‌స్పైర్చ్ డైరెక్టర్ ఎన్.కాళిదాసు తెలిపారు. ఫాల్‌జి విధానం ద్వారా ఇసుక, పిక్క లేకుండా శ్లాబ్ వేయడంపై దృష్టి సారించామన్నారు. దీనిపై అంతర్జాతీయంగా నిపుణులతో సంప్రదింపులు కూడా జరిపామని, ఈ తరహా ప్రయోగం ప్రపంచంలో ఇదే ప్రథమమని. దీని పేటెంట్ హక్కుల కోసం దరఖాస్తు చేశామని ఆయన చెప్పారు..